


నవభూమి
హైదరాబాద్
20 అక్టోబర్,2024 ఆదివారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in

# కేసీఆర్ కుటుంబానిది దోపిడీ చరిత్ర

- నాలాలు, చెరువులను కబ్జాచేసిన వారే హైడ్రాను చూసి భయపడుతున్నారు
- తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు
- హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది యత్నం
- అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా?
- గీతారెడ్డికి సద్భావన అవార్డు అందజేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

"హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారు. అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా? గతంలో కాంగ్రెస్ వల్లనే హరీశ్‌రావుకు మంత్రి పదవి వచ్చింది. కేసీఆర్ కుటుంబానికి దోపిడీ చరిత్ర ఉంది. తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు " అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును సీఎం ప్రదానం చేశారు. గీతారెడ్డికి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

"దేశ సమగ్రత కోసం 34 ఏళ్ల క్రితం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారు. ఏటా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన గీతారెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయం. రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూశాం. కానీ 2023 ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి గీతారెడ్డి. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే కాంగ్రెస్ హయాంలో దేశంలో పేదలకు మేలు జరిగింది. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రధాని పదవులను త్యాగం చేసిన ఘనత సోనియా, రాహుల్‌ది.



**హైడ్రా ఆగదు.. అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు**

రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దు... వారికి నేను హామీ ఇస్తున్నా. మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. హైడ్రా ఆగదు.. అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు. హైడ్రా అనగానే హరీశ్‌రావు, కేటీఆర్ బయటకు వస్తున్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారు. మూసీలో మగ్గిపోతున్న వారికి ఇళ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందించాం. మేం వారిని గుండెల్లో పెట్టుకుంటుంటే భారాస నేతలు గుండెలు బాదుకుంటున్నారు. హరీశ్‌రావు, కేటీఆర్ ఫామ్ హౌస్‌ల విషయంపై అఖిలపక్షాన్ని పిలుద్దాం. నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు నిగ్గు తేల్చుదాం. ఆ తరువాత మూసీ దగ్గరకా.. ఇంకెక్కడికైనా వెళదాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## ఈనెలాఖరికి ప్రతి నియోజకవర్గానికి 4 వేల ఇందిరమ్మ ఇళ్లు

2



# పబ్‌లో అశ్లీల నృత్యాలు

- బంజారాహిల్స్‌లోనిపబ్‌పై పోలీసుల దాడులు
- 42 మంది మహిళలతో 140 మంది అరెస్టు
- అశ్లీల నృత్యాలతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు
- మగ కష్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించే యత్నం
- వివిధ రాష్ట్రాల నుంచి మహిళలను రప్పించిన నిర్వాహకులు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బంజారాహిల్స్‌లోని టాస్ పబ్‌పై శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజామున వరకు నిర్వహించిన దాడుల్లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా వారిలో 17 మందిపై కేసులు నమోదు చేశారు.

ఏసీపీ వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర కథనం ప్రకారం.. రోడ్ నం.3లోని టాస్(టేల్స్ ఓవర్ స్పిరిట్స్) పబ్‌పై పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. పబ్‌లో విపరీతమైన శబ్దాలతో యువతులు, మహిళలు అశ్లీల నృత్యాలు చేస్తుండటాన్ని గుర్తించారు. కొందరు యువతులు మద్యం సేవిస్తూ అక్కడున్న పురుషులతో దగ్గరగా ఉండటాన్ని గుర్తించారు. వంద మంది మగవారితోపాటు 42 మంది మహిళలను అదుపులోకి తీసుకొన్నారు. వీరందరిని బంజారాహిల్స్ ఠాణాకు తరలించి.. 125 మందికి నోటీసులు అందించారు. పబ్ మేనేజర్ అలీమ్, బార్ టెండర్ రామకృష్ణ, డీజే ఆసిఫ్, బౌన్సర్లు ఆరిఫ్, అబ్దుల్ సమి, సయ్యద్ షహీద్, యూసుఫ్ ఖాషీ ఖాన్‌లతోపాటు గతంలో ఊర్వశి బార్‌లో, ఆఫ్టర్ 9 పబ్‌లో పట్టుబడ్డ పది మంది మహిళలపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామన్నారు. పబ్ యజమానులైన ఉప్పల్‌కు చెందిన బింగి బలరాం గౌడ్, జగద్గిరిగుట్టకు చెందిన బింగి శ్రీనివాస్‌గౌడ్‌లు పరారీలో ఉన్నారని, వారి కోసం రెండు బృందాలను ఏర్పాటుచేసినట్లు ఏసీపీ తెలిపారు. అమ్మాయిలు, మహిళలకు పబ్ యజమానులు ఉచిత ప్రవేశం కల్పించడమే కాకుండా బిల్ ఎక్కువయ్యేలా వచ్చిన కస్టమర్లతో మాటలు కలుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆయా మహిళలు, యువతులకు వచ్చిన బిల్లులో కమీషన్ సైతం ఇస్తున్నట్లు తేల్చారు. కస్టమర్లతో దగ్గరైన మహిళలు పక్కన కూర్చొంటే, మీద చేయి వేస్తే, కలిసి డ్యాన్స్ చేస్తే.. ఇలా అన్నింటికి ధర నిర్ణయించినట్లు తమ విచారణలో గుర్తించారు. పబ్‌ను సీజ్ చేసేందుకు ఎక్సైజ్ శాఖకు లేఖ రాసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పబ్‌కు వచ్చే వారితో కలిసి నృత్యం చేసి ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి ఇలా వచ్చి వెళుతున్నట్లు నాలుగు నెలల కుమార్తె ఉన్న ఒక మహిళ పోలీసుల ముందు వాపోయింది.

మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించేందుకు.. వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను పబ్ నిర్వాహకులు రప్పించినట్లు పోలీసులు తెలిపారు.

# మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ.3.44కోట్ల విలువైన నగదు చెక్కులు పంపిణీ: మంత్రి సీతక్కలి



**హైదరాబాద్, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:** మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి పునరావాసం కల్పించి, వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి న్యాయం చేస్తుందని మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో మూసీ పరివాహక ప్రాంతాల స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళేటప్పుడు జరిగే బాధను గుర్తుచేస్తూ, ఇటీవల ఖమ్మం, మహబూబాబాద్ వంటి ప్రాంతాలు వరదల వల్ల నష్టపోయాయని, అలాగే మూసీ మురికి నీటి కారణంగా అనారోగ్య సమస్యలు వచ్చాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ నీటిని త్రాగదగిన స్థాయికి తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. బాధిత మహిళలకు రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, అందులో రూ. 1.40 లక్షలు సబ్సిడీగా ఉంటాయని, మిగిలిన రూ. 60 వేల రూపాయలు మూడు సంవత్సరాల్లో చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వివిధ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనుకోకుండా వరదలు వచ్చినప్పుడు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. పునరావాసం పొందిన బాధిత కుటుంబాలకు ఉచిత విద్య, అంగన్వాడీ కేంద్రాలలో ప్రవేశం, అలాగే రెండు పడకల గదుల నిర్మాణం ఉచితంగా అందించామని చెప్పారు. మూసీ రివర్ పరిరక్షణలో జిహెచ్ఎంసి అర్బన్ డెవలప్మెంట్ విభాగం ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాగా కృషి చేశారని మంత్రి సీతక్క ప్రశంసించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ కృషి మేరకు బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చడం ముఖ్య భూమిక పోషించినట్లు పేర్కొన్నారు. ఇక నుండి కూడా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన జిహెచ్ఎంసి పాత్ర కీలకమని మంత్రి సీతక్క ప్రశంసించారు. మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల మాట్లాడుతూ... మలక్ పేట్ నియోజకవర్గంలో మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు పునరావస కేంద్రాలకు తరలించేవారమని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, మూసీ నిర్వాసితులకు పిల్లి గుడిసె 2%దీఎఖ% కాలనీలో 130 కుటుంబాలకు పునరావాసం కల్పించామని తెలిపారు. మూసీ లో చాలా మంది బాధ పడ్డారని ఇప్పుడు ఏ బాధ ఉండదని తెలిపారు. వాటర్ సమస్యను పరిష్కరించడానికి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మూసీ పునరావాస మహిళా సంఘాలకు రూ. 3.44కోట్లను 172 మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని మలక్ పేట్, కార్వాన్ శాసన సభ్యులు అహ్మద్ బిన్ బలాల, కౌసర్ మొహమందిన్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ సి ఇ ఓ దివ్య దేవరాజ్, మూసీ జె డీఎం గౌతమి, శ్రీనివాస్ రెడ్డి, మూసీ ఈ డి, ఎస్.సి కార్పొరేషన్ ఎండి మల్లయ్య భట్టు, డి ఈ ఓ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల చివరినాటికి ప్రతి నియోజకవర్గానికి

# 4 వేల ఇందిరమ్మ ఇళ్లు


- 4 ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యం
- కాళ్లలో కట్టెలు పెట్టినా అభివృద్ధి సంక్షేమం ఆగదు
- రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు శ్రీపొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:**ఈనెల చివరి నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలివిడతగా 3500 నుంచి 4 వేల ఇళ్లను మంజూరు చేయబోతున్నామని రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇళు నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చేనాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మిస్తామని తెలిపారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు, ఎలాంటి తేడా లేకుండాఅర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ఈ ప్రభుత్వ ఆశయమన్నారు. ఎలాంటి భేషజాలకు పోకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన వాటా, నిధులు అడిగి తీసుకుంటామని , పెద్ద ఎత్తున రాష్ట్రానికి ఇండ్లను మంజూరు చేయాలని నిన్న హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర హౌసింగ్ జాయింట్ సెక్రటరీని కోరడం జరిగింది. గత ప్రభుత్వం పేదవాడి గురించి కనీస ఆలోచన చేయలేదని, పైన పటారం, లోపల లోటారం అన్నట్లుగా వ్యవహరించిందని విమర్శించారు. ఘోషా మహల్ నియోజకవర్గానికి చెందిన 144 మంది లబ్దిదారులకు శనివారం నాడు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్‌తో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టెలు పెడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించినా ఏదీ ఆగదని పేదవాడి కన్నీరు తుడవడమే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ కాకి గోల వల్ల మా ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీ లేదని , ఏడాది కూడా పూర్తికాకముందే మా ప్రభుత్వంపై రోడ్డు ఎక్కడం వల్ల బిఆర్ఎస్ కే నష్టమని అన్నారు. రెండున్నర సంవత్సరాల తర్వాత రోడ్డెక్కినా ఒక అర్థముంటుందన్నారు. పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది, తమ ప్రభుత్వం చేసి చూపిస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని విమర్శించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఒక మంచి జీవితాన్ని ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం వారికి ఇండ్లు, ఉద్యోగం, ఉపాధి, కల్పిస్తే బి ఆర్ ఎస్ ఓర్చుకోలేక పోతోందని, ప్రభుత్వం ఏదో తప్పు చేస్తున్నట్లుగా గోబెల్ ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ కాదు, మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల జీవనోపాధి కోసం వారి జీవితాలను మెరుగుపరచడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు తమ జీవిత కాలం అదే మురికికుప్పలో బ్రతకాలని బి ఆర్ ఎస్ కోరుకుంటుందా అని మంత్రి ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుంది..మూసి పునర్జీవనంపై పై అనేక అభాండాలు వేస్తున్నారు.. అక్కడున్న పేదవారిని అక్కడే వదిలేస్తారా..



మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేసింది మీరు కాదా. ఇప్పుడు వారికి డబుల్ బెడ్రూం లు కేటాయించి మెప్మా ద్వారా వారికి ఉపాధి అవకాశాలు,పిల్లలకు చదువులు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుంటే ఓర్వలేకపోతున్నారు..తెలంగాణ ఏర్పడినప్పుడు గళ్ళల పైసలతో ఇచ్చాం..కానీ గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ బకాయిలు చేశారు..రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేసే విధంగా ప్రభుత్వం ఇబ్బందులు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తుంటే రాజకీయం చేస్తున్నారు..మీరు బాధ్యత గల ప్రతిపక్షం అయితే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వండి..కాంగ్రెస్ పార్టీకి పరిపాలన ఎలా చేయాలో ప్రతిపక్షాలకు ఎలా గౌరవం ఇవ్వాలో తెలుసు.. అని అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాజా సింగ్,శ్రీ గణేష్ ఎమ్మెల్సీలు బలమూరి వెంకట్, రహమత్ బేగ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి తదితరులు పాల్గొన్నారు

## రజకుల సమస్యలపై వినతి పత్రం



**ఖైరతాబాద్‌అక్టోబరు 19 (నవభూమి ప్రతినిధి):** సీఎం ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ని కలసి రజకుల సమస్య గురించి వివరించి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి.

## ఏఐసీసీ సీనియర్ పరిశీలకునిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:** జార్కండ్ రాష్ట్రములో నవంబర్ 13,20 తేదీల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకునిగా నియమితులైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు రాంచీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, గోసేవ అయోగ్ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ రంజన్ ప్రసాద్ , రంజాన్ ప్రసాద్, సుల్తాన్ అహ్మద్, యూత్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అభిజిత్ రాజ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంజన్ సింగ్ ఇతర నేతలు కాంగ్రెస్ శ్రేణులు రాంచి విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం పలికారు.

## అదనంగా వచ్చిన దిగుబడిని మద్దతు ధరకు కొనడానికి రాష్ట్ర ప్రభుత్వర సిద్ధం

**హైదరాబాద్, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:**ప్రస్తుత వానాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం 5,46,865 ఎకరాలు కాగా పంట దిగుబడి అంచనా 9,63,102 మెట్రిక్ టన్నులు మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిర్ణయించిన మొక్కజొన్న మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 2225/-. మార్కెట్లో సగటు ధర కొన్ని ప్రాంతాలలో రూ. 2172/- ఉన్నాయి అంటే %=ం%. 75/- నుండి . 100 వరకు మద్దతు ధరకన్నా తక్కువ పలుకుతున్నాయిమార్కఫెడ్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో 1,00,000 ఎం టి ఎస్ మొక్కజొన్నను కనీస మద్దతను ధరకు కొనుగులు చేయడానికి నాఫెడ్ అంగీకరించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 100 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను నాఫెడ్ తరపున కొనుగోలు చేయడానికి అన్ని చర్యలు తీసుకొన్నట్లు మద్దతు ధరకు అనుగుణంగా మొదటగా నాఫెడ్ తరపున జగిత్యాల నిర్మల్ జిల్లాలతో సహా 12 కేంద్రాలను శనివారం నుండి ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రంలో అదనంగా వచ్చిన దిగుబడిని మద్దతు ధరకు కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడ సిద్ధంగా ఉన్నట్లు మార్కఫెడ్ ఎండి వి . శ్రీనివాసరెడ్డి తెలియచేసారు .

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**హైదరాబాద్‌, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:**లిపెద్దపల్లిలో వచ్చే నెల 3వతేదీన ఆదివారం మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం జరుగనుందిలిపెద్దపల్లి శివార్లలోని బంధంపల్లి స్వరూప గార్డెన్స్ లో ఉదయం 10:30గంటలకు ప్రారంభమయ్యే ఈ సమ్మేళనానికి జిల్లాలోని మున్నూరుకాపులంతా హాజరవుతారులిఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్ లు శనివారం ఆవిష్కరించారులిఈ కార్యక్రమంలో సమ్మేళనం నిర్వాహకులు బండి సంజీవ్,వనమాల ప్రవీణ్,యాద క్రాంతి,చింతపండు మహేందర్, లవకుమార్, సంజీవ్, హజారే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజును కలిసిన కేసముద్రం మార్కెట్ ఛైర్మన్ సంజీవరెడ్డి




**హైదరాబాద్‌, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:**లికేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సంజీవరెడ్డి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారులిఈ సందర్భంగా సంజీవరెడ్డికి ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారులిఎంపీ వద్దిరాజును కలిసిన సందర్భంగా సంజీవరెడ్డి వెంట యాదవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేం రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## రాంచీలో రాహుల్ గాంధీకి ఘన స్వాగతం



**హైదరాబాద్, అక్టోబర్ 19, నవ భూమి ప్రతినిధి:**రాంచికి చేరుకున్న ప్రతిపక్ష నేత, ఏఐసీసీసెక్రటరీ రాహుల్ గాంధీని సాదరంగా ఆహ్వానించిన... ఏఐసిసి సీనియర్ పరిశీలకుడు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇండియా కూటమిలో భాగమైన.. కాంగ్రెస్, జార్కండ్ ముక్తి మోర్చా, ఆర్జెడి పక్షాలతో చర్చలు జరిపి సమన్వయ సమావేశం నిర్వహించారు.. జార్కండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశిస్తున్న స్థానాలపైన చర్చలు జరిపారు

# రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచిన రేవంత్




**హైదరాబాద్‌, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:**రేవంత్ రెడ్డి తెచ్చిన జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నది.మెరిట్ సాధించిన స్టూడెంట్స్ కి ఓపెన్ కోటాలో కాకుండా, రిజ్వర్వుడు కోటాలో అవకాశం కల్పిస్తున్నారు.దీని వల్ల రిజ్వరేషన్ విద్యార్థులు తీవ్రంగా నష్ట పోతున్నారు. ఓపెన్ కోటా ఓపెన్ టు ఆల్ అనే విషయాన్ని మర్చిపోయారు.

రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని తిరుగుతే, ఇక్కడ రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడు.రాహుల్ గాంధి రాజ్యంగం భగవద్గీత అన్నారు. మరి అది ఎందుకు ఇక్కడ అమలు కావడం లేదు. కేసీఆర్ రాజ్యాంగం ప్రకారం, జీవో 55 ప్రకారం నోటిఫికేషన్లు ఇచ్చారు. భర్తీ చేసారు. కాంగ్రెస్ పార్టీ దళిత, గిరిజనులు, మైనార్టీలు, బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. భట్టి విక్రమార్క ఆ వర్గానికి ప్రతినిధిగా ఉండి మౌనంగా ఉన్నారు. అసెంబ్లీ సమావేశంలో ఇదే అంశాన్ని అడిగితే భట్టి పరిశీలిస్తామన్నారు. చేసిందేం లేదు.దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతినిధులు రేవంత్ రెడ్డిని నిలదీయండిఆయా వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు ముందుకు రండి.యూపీపీఎస్సీ అమలు చేస్తుంది కానీ, టీజీపీఎస్సీ ఎందుకు అమలు చేయడం లేదుకాంగ్రెస్ ప్రభుత్వం జీవో 29 తెచ్చి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచింది.ఓపెన్ కోటాలో రిజర్వుడు వారికి ప్రవేశం లేకుండా చేయడం అన్యాయం.అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు మాట్లాడటం లేదు.విద్యార్థుల ఆర్తనాదాలతో అశోక్ నగర్ ప్రాంతం మార్మోగుతున్నది. ఆ విద్యార్థులు కిరాతకులా, హంతకులా, గూండాలా.. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో వచ్చి చదువుతున్నారురాజ్యాంగ స్ఫూర్తిని కాపాడండి, రిజర్వేషన్లు అమలు చేయండి అని వారు రోడ్డెక్కితే విద్యార్థులు వీపులు పగుల కొడుతున్నారు. పొత్తి కడుపులో పిడిగుద్దులు, ఆడపిల్లల్ని కూడా అర్ధరాత్రి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారుకఠినంగా, కర్కశంగా వ్యవహరిస్తున్నారు. దీన్నీ బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఇదే రాహుల్ గాంధీ అశోక్ నగర్ లైబ్రరీ వచ్చి హామీలు ఇచ్చారు. ఇప్పుడు జరుగుతున్న అన్యాయం మీద ఎందుకు స్పందించడం లేదు.రేవంత్ రేవంత్ రెడ్డి ఎందుకు అణిచివేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామ్యం లేదా, బడుగు బలహీన వర్గాల ప్రతినిధులు మాట్లాడరా?పేద పిల్లలు జిల్లాల నుంచి వచ్చి ప్రభుత్వం ఉద్యోగం సాధించాలని, 5 రూపాయలు అన్నం తింటూ చదువుకుంటారు. ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలని చదువుతున్నరు. అలాంటి వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు.మేనిఫెస్టోలో చెప్పినవి ఒక్కటైనా అమలు చేశారా. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అన్నరు. పది నెలలు పూర్తయ్యింది. ఇంకో నెల పది రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు నింపాలని డిమాండ్ చేస్తున్నంకనీసం నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. కనీసం జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించలేదు.కేసీఆర్ పరీక్ష పెట్టి ఫలితాలు ఇచ్చిన ఉద్యోగాలకు నియామకపత్రాలు ఇచ్చారునాలుగు వేల నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు ఎగబెట్టావు, ఇప్పుడు జీవో తెచ్చి విద్యార్థులను మోసం చేసావు.ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేస్తా అని మాట తప్పావు.ఉద్యోగాలు రాని వారికి పది లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తా అన్నవుయువత జీవితాలను ఆడుకుంటున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వంతెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికంగా తీసుకోకుండా వికీపీడియాను ప్రామాణికంగా తీసుకుంటున్నారు.విద్యార్థులపై దాడి చేయడం కాదు, ఆ విద్యార్థులను పిలిచి మాట్లాడండిఓట్లప్పుడు కాదు ఇప్పుడు వెళ్లండి రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వెళ్లి లైబ్రరీలో కూర్చొని సమస్యలు పరిష్కరించాలి డిమాండ్ చేస్తున్నాం. సెక్యూరిటీ లేకుండా వెళ్లే దమ్ముందా రేవంత్ రెడ్డి. ఎందుకు మాట్లాడవు. కేసులు పెట్టినా, విద్యార్థుల మీద లాఠీలు లేస్తే, బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. అణిచివేతలతో ఏం చేయలేవు, ఉద్యమం మరింత ఉధృతం అవుతుంది. కోదండరాం ఎందుకు మౌనంగా అంటున్నారు.నిరుద్యోగుల ఎజెండా నా ఎజెండా అన్నారు.ఎమ్మెల్సీ అయ్యాకా గొంతు మూగబోయింది.కోదండరాం, రియాజ్, చింతపండు నవీన్, ఆకునూరి మురళీ ఎక్కడున్నారు. అశోక్ నగర్ వెళ్లండి విద్యార్థులతో చర్చించండి.నిరుద్యోగులకు మోసం చేసి, ఉద్యోగాలు పొంది ఒక్క మాట్లాడటం లేదు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది రేవంత్ సర్కారుఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి.ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేమని తుమ్మల చావు కబురు చల్లగా చెప్పారు. క్షమాపణ చెప్పాలి. రేవంత్ నువ్వు ముక్కు నేలకు రాయాలి మాట తప్పినందుకు15వేలు అని చెప్పి ఉన్న పదివేలు ఇవ్వడం లేదు. చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలి.రుణమాఫీ, బోనస్, ఇప్పుడు రైతు బంధు మోసం. రైతులు తిరగబడుతారు.కరోనా వంటి ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కేసీఆర్ గారు రైతు బంధు ఆపలేదు.లక్షా 50 వేలు మూసికి ఉంటాయి, కానీ రైతులకు 15 వేలు ఇవ్వలేవాప్రభుత్వాన్ని వదిలేది లేదు. కేసీఆర్ నాయకత్వంలో రైతుల తరుపున పోరాటం చేస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడిక్కడ నిలదీయాలని ప్రజలకు రైతులకు పిలుపునిస్తున్నాం

# మల్కాజిగిరి సర్కిల్‌లో ఇష్టారాజ్యాంగ అక్రమ నిర్మాణాలు

- చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- రోడ్లు ఆక్రమించి నిర్మాణం జరుపుతున్న పట్టించుకునే అధికారులు కరువు
- మల్కాజిగిరి నియోజకవర్గం వినాయక నగర్



**మౌలాలి అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:**మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు చూస్తే పైన పటారం లోన లటారం అనే విధంగా తయారయింది. ప్రభుత్వం ఒకపక్క హైడ్రా అక్రమ నిర్మాణాలను కూలుస్తూ ప్రజలకు మేలు చేయాలని చూస్తుంటే, మరోపక్క ప్రభుత్వంలో భాగమైన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలను అడ్డుకోకుండా ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్ వినాయక నగర్ డివిజన్ పరిధిలోని కృపా కాంప్లెక్స్ సఫిల్గుడా రహదారిలో అక్రమ సెల్లార్ కమర్షియల్ భవన నిర్మాణం , రోడ్లు ఆక్రమించి మెట్ల నిర్మాణం జరుగుతున్న , మౌలాలి డివిజన్ శ్రామిక నగర్ మసీద్ ఎదురుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి కూడా చూడకపోవటం అంటే వారికి మంచిగానే అమ్యామ్యాలు అందాయని మల్కాజిగిరి ప్రజలు ఆరోపిస్తున్నారు. మల్కాజిగిరి సర్కిల్‌లో దాదాపు అన్ని డివిజన్‌లలో కనీస నిర్మాణ నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ ఒక్క నిర్మాణాన్ని అడ్డుకున్న పాపాన పోలేదు.ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి ప్రభుత్వా ఆదాయానికి గండి కొట్టడమే కాక సామాన్య ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు . అధికారులు తమ సొంత స్వలాభం కోసము ఆమ్ ఆమ్యాలకు ఎగబడి అక్రమ కట్టడాలకు వత్తాసు పలికితే, రేపు ప్రభుత్వం తెచ్చే నూతన చట్టాల ద్వారా అక్రమ కట్టడాలు కూల్చివేతలు ప్రభుత్వం చేపడితే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడితే, ప్రభుత్వమా లేక అనుమతిలిస్తున్న అధికారుల బాధ్యత వహిస్తారు అన్నది ప్రశ్నార్థకం.ఏదేమైనా మల్కాజిగిరిలో అడ్డు అదుపు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అంటే,ఉన్నత అధికారుల అండదండలతో, ముఖ్యంగా ఒక అధికారి అండతో జరిగిందని వార్తలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న అక్రమా నిర్మాణాలకు చెక్ పెట్టాలంటే ఉన్నత అధికారులు మల్కాజిగిరి సర్కిల్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

# అరవై రోజులో కులగణ జరగాలి

## డిఎస్సిసి పోస్టులో ఎస్సి,ఎస్టితో పాటు,అన్ని కులాల అభ్యర్థులకు న్యాయం చేయాలి




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18:(నవభూమి ప్రతినిధి )**60 రోజుల్లో కులగనన జరగాలి డిహెపిస్కుత్బుల్లాపూర్ నియోజక వర్గం డిహెచ్ పిఎస్ అధ్యక్షులు కత్తుల దుర్గయ్య. కార్యదర్శి కొమ్ము వెంకటేష్ .ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట దళిత కుల పోరాట సమితి ఆఫీసులో సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు కె యేసురత్నం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన గురించి జీవో విడుదల చేసినారు జీవో ప్రకారం వెంటనే కులాల లెక్కలు చేయాలని డిమాండ్ చేశారు. దాని వలన ఎస్సీలకు రావలసినటువంటి ఆర్థిక ఫరమైన, బడ్జెట్ కేటాయించుటకు సానుకూలంగా ఉంటుందని అన్నారు. మరియు రాజకీయంగా రిజర్వేషన్లు జరగాలని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో సరియైన వాట కేటాయించాలని డిమాండ్ చేశారు మరియు సబ్ ప్లాన్ నిధులు వెంటనే నిరుద్యోగులకు. పరిశ్రమలు నెలకొల్పుటకు భూమి కేటాయించి ప్రాజెక్టు ప్రకారం నిధులు కేటాయించి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరినారు. డీఎస్సీ పోస్టులలో ఎస్సీ ఎస్టీ అభ్యర్థిలకు అన్ని కులాల అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోడిహెచ్ పిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి రాములు డిహెచ్ పిఎస్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జి వి హరినాధరావు. ఎస్సీ సెల్ అధ్యక్షులు సిహెచ్ దాసు తొండ వెంకట్ ఇమాం భాయ్ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేని టేకిల పబ్‌ను సీజ్ చేయాలి:మాజీ ఆకుల సతీష్

- రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ నిర్మాణం
- ఆకు పెన్సిఎన్వోసీ పొందకుండా వ్యాపార సముదాయాలు పబ్ ఏర్పాటు
- అక్రమంగా-ఎలాంటి సరైన అనుమతులు పొందకుండా ఏర్పాటు చేసిన పబ్ అనుమతులిచ్చిన ఎక్సైజ్ కమిషనర్
- మున్సిపల్ కార్పొరేషన్ ట్రేడ్ లైసెన్స్ లేకుండానే పబ్ ఏర్పాటు ఎలా సాధ్యం?
- రెసిడెన్షియల్ అనుమతులు..కమర్షియల్ నిర్మాణం ఆకుపెండెన్స్ సర్టిఫికెట్ లేకుండానే వ్యాపార కార్యక్రమాలు.. బిల్డింగ్‌ని సీజ్ చేసి అనుమతులు రద్దు చేయాలి.
- చెడు వ్యసనాలకి కారణమైన పబ్బు కల్చర్ కార్పొరేషన్‌లో తీసివేయాలి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 18:(నవభూమి ప్రతినిధి)** సర్వేనెంబర్ 57, బాచుపల్లి పిస్తా హౌస్ పక్కన రెసిడెన్షియల్ బిల్డింగులు కమర్షియల్ గా నిర్మాణం, ఎన్వోసీ పొందకుండానే సరైన అనుమతులు లేకుండా ఫబ్ ప్రారంభించడం పై తక్షణమే బిల్డింగును-పబ్ సీజ్ చేయాలని మత్తు పదార్థాలు డ్రగ్ కి నిలయా అయన పబ్ కల్చర్ కుత్బుల్లాపూర్‌లో (బాచుపల్లి) రావడం పై చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ మేనేజర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాటాడుతూ సర్వే నెంబర్ 57, పాట్ నెంబర్ 61/%ూ%, బాచుపల్లి మెయిన్ రోడ్డు నందు. హెచ్ఎండిఏ(019474/%వీజుణ/=1/ఖ6/ఎవీణూ/23012019) 5 +%ం5 , రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేయడమే కాకుండా చట్ట విరుద్ధంగా బిల్డింగ్ ఎన్వోసీ పొందకుండానే రెస్టారెంట్ పబ్ నిర్మాణం చేయడమే కాకుండా నిబంధనలకు ప్రకారం అనుమతులు పొందకుండానే ప్రారంభించి నడిపిస్తున్నారు. ఏదైతే రెసిడెన్షియల్ బిల్డింగ్లో నివాసానికి మాత్రమే హెచ్ఎండిఏ అనుమతులు పొందిన ప్లాన్ ప్రకారమే నిర్మించాలి, అలా నిర్మించకుండా కమర్షియల్ అవసరం కోసం అక్రమంగా నిర్మించడమే కాకుండా, పొందకుండానే బిల్డింగులు కమర్షియల్ వ్యాపారానికి లీజుకి ఇవ్వడం, అదేవిధంగా బర్ రెస్టారెంట్ పబ్ ఏర్పాటు చేయాలంటే కమర్షియల్ బిల్డింగ్ ప్లాన్ మరియు చుట్టుపక్కల స్కూల్ మందిరాల దూరం మరియు మరియు బ్లూ ప్రింట్. బిల్డింగ్ ఎన్వోసీ అన్ని సర్టిఫికెట్లు ఉంటే మాత్రమే పబ్కు అనుమతి ఉంటుంది. ఈ విధంగా రెసిడెన్షియల్‌లో కమర్షియల్ నిర్మాణం కమర్షియల్ వ్యాపారం కోసం ఎన్ఓసి పొందకుండానే బార్ అండ్ రెస్టారెంట్ మరియు పబ్ నిర్వహణ కోసం లీజుకివ్వడమే కాకుండా, నిబంధనలు ప్రకారం అనుమతులు తీసుకోకుండానే ఫబ్ ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న ఈ బిల్డింగును తక్షణమే సీజ్ చేయాలని, అదేవిధంగా హెచ్ఎండిఏ అనుమతులను నిబంధనకు విరుద్ధంగా నిర్మించి ఎన్ఓసి పొందకుండా ప్రారంభించి, వ్యాపారం నిర్వహిస్తున్నారు. కాబట్టి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూనే, సమాజం చెడు మార్గంలో పట్టించే పబ్ కల్చర్ వల్ల గ్రామీణ వాతావరణం కలిగిన నిజాంపేట్ కార్పొరేషన్‌లో దీని ఏర్పాటు వల్ల చదువుకునే విద్యార్థులు మత్తు పదార్థాలు/ డ్రగ్ కి బానిసలయ్యే అవకాశం కలదు. అంతేకాకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాల్సిన కొందరు ప్రజాప్రతినిధులు అనుమతులు లేని ఈ ఫబ్ ప్రారంభించడం బాధాకరం. ఈ విధంగా సమాజాన్ని పెడతోవన పట్టించే రెసిడెన్షియల్ భవన నిర్మాణంలో కమర్షియల్ వ్యాపార కార్యక్రమాలు కాకుండా అనుమతులు లేకుండా ఎన్ఓసి పొందకుండా బార్ అండ్ రెస్టారెంట్ పబ్ ఏర్పాటు నిర్మాణపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ రావు, కుమార్ గౌడ్, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు..







## బిఆర్ఎస్ నాయకుల అరెస్టులను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:** గ్రూప్స్ అభ్యర్థులు చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ముఠా గోపాల్, దాసోజు శ్రవణ్ సహా ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ – బిజెపికి మధ్య ఉన్న చీకటి ఒప్పందం మరోసారి బట్టబయలైంది. బిజెపికి ఒక న్యాయం.? బిఆర్ఎస్ కు ఒక న్యాయమా?గంటల పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ వచ్చి నిరసన తెలియచేస్తూంటే అడ్డుకోని కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నాయకులను మాత్రం అరెస్టు చేయడం దుర్మార్గం. వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం.రాజకీయాలు పక్కనబెట్టి ముందు విద్యార్థుల సమస్య పరిష్కరించడంపై దృష్టి పెట్టండి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆపండి.

## తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఉద్యోగుల దీర్ఘకాలపు సమస్యలపై టీఎన్జీఓస్‌నేతల వినతి పత్రం



**ఖైరతాబాద్, అక్టోబరు 18 (నవభూమి ప్రతినిధి):** టిఎన్జీఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్పీకర్ పెద్దలు గౌరవనీయులు గడ్డం ప్రసాద్ కి ఉద్యోగుల దీర్ఘకాలపు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై పెద్దలు గడ్డం ప్రసాద్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి తెలియజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, ముత్యాల సత్యనారాయణ గౌడ్, నాలుగో తరగతి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్ధలం కేటాయించాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18: (నవభూమి ప్రతినిధి)** నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ క్రిస్టియన్ కామినిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్మశాన వాటిక కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి విన్నవించుకోగా , వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి వారికీ రాజీవ్ గాంధీ నగర్లో (సర్వే నెం. 186) కొంత స్థలాన్ని కేటాయించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కామినిటీ వెల్ఫేర్ అసోసియేషన్ పాస్టర్స్ పి . జశ్వ , ఇ . ఎమ్ చారి, జేమ్స్, ఆర్ . యెహోషువ, శామ్యూల్, జగదేక కుమార్, జోష్నా మంది, ఆనంద్, రమేష్, అబ్రహం మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లల పంపిణీ



**కుత్బుల్లాపూర్-నవభూమి:** మేడ్చల్ జిల్లా ఫిషరీస్ సీడ్ ఫామ్‌లో ప్రభుత్వ సరఫరా చేసే చాప పిల్లలను మేడ్చల్ మత్స్యకార సభ్యులకు అందజేసిన మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజు జిల్లా అధికారి పూర్ణిమ పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: దుండిగల్ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18:(నవభూమి ప్రతినిధి)** ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఈరోజు కార్యాలయంలోవారినిమర్యాదపూర్వకంగా కలిసారు. తమ ప్రాంతాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా నాగాయపల్లి శ్రీనివాస్



**దమ్మాయిగూడ, అక్టోబర్ 19,(నవ భూమి న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశానుసారం శనివారం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జిట్టా శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా నాగాయపల్లి శ్రీనివాస్ (టి ఆర్ ఎస్ శ్రీను) కు నియమక పత్రాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో నాగారం అధ్యక్షులు నవీన్ చారి, ఉద్యమకారులు బోడ జంగయ్య, బోడ నరేష్, గండి నగేష్, యాదిరెడ్డి ఓంకార్, సురేష్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న రూ.8000 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ రాధిక ఎక్స్ రోడ్లో విద్యార్థులతో ర్యాలీగా వచ్చి రాస్తారోకో చేయడం జరిగింది
- ప్రైవేట్ డిగ్రీ, పి.జి. మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలతో చర్చించి విద్యార్థుల ఫీజు సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్









**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ రాధిక ఎక్స్ రోడ్లో విద్యార్థులతో ర్యాలీగా వచ్చి రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ....రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి 8 వేల కోట్ల పైగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది. ఈ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే చాలా రకాల ప్రవేశ పరీక్షలు పూర్తి అయ్యి ఉన్నత చదువులకు వెళ్ళేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పేద విద్యార్థులు తమ అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారు. ఒక్క ప్రక్కన విద్యార్థులు ఇబ్బందులు, మరోవైపు యాజమాన్యాలు అప్పులు తెచ్చి నడిపిస్తున్నామని, దీనిని ప్రభుత్వం యాజమాన్యాలతో చర్చించి పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ పి.జి. కళాశాలలు కంటే ప్రైవేట్ రంగంలో ఎక్కువ ఉన్నాయని వాటిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ విద్యార్థులే నష్టపోతారని, ఒక్క ప్రక్కన విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభం చేస్తూనే విద్యార్థుల ఫీజులను గత ప్రభుత్వం వలె విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను ప్రైవేట్ రంగంలో మార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేసేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు పటిష్ఠ బందోబస్తు: డీజీపీ

**హైదరాబాద్-నవభూమి:** గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

## మియాపూర్ వాసులు భయపడొద్దు.. అది చిరుత కాదు: అటవీశాఖ

**హైదరాబాద్-నవభూమి:** మియాపూర్‌లో చిరుత పులి సంచారం అంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని తేలింది. స్థానిక మెట్రో స్టేషన్ వద్ద చిరుత సంచరిస్తోందని శుక్రవారం నుంచి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో ఇవాళ ఉదయం అటవీశాఖ అధికారులు నడిగడ్డ తండా వద్దకు చేరుకుని ఆ ప్రాంతమంతా పరిశీలించారు.

## మతోన్మాద శక్తుల కట్టడిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం: కేంద్ర మంత్రి

- వెంకటేశ్‌ను పరామర్శిస్తున్న సంజయ్



**కూకట్‌పల్లి-నవభూమి:** మతోన్మాద శక్తులను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

నిరసన తెలుపుతున్న వారిపై లాఠీఛార్జి హేయమన్నారు. సికింద్రాబాద్ మోండా డివిజన్‌లోని ప్రార్థనా మందిరం వద్ద జరిగిన పోలీసు లాఠీఛార్జిలో గాయపడిన ఓల్డ్‌బోయిన్‌పల్లి హస్మత్‌పేటకు చెందిన భాజపా నాయకుడు సాయిని శనివారం ఆయన పరామర్శించారు.

కంటోన్మెంట్: రెజిమెంటల్‌బజార్‌లోని ముత్యాలమ్మ ఆలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న హిందూ సంఘాల ప్రతినిధులపై పోలీసులు శనివారం చేసిన లాఠీఛార్జిలో పికెట్‌కు చెందిన వెంకటేశ్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్, కంటోన్మెంట్ భాజపా నాయకులతో కలిసి వెంకటేశ్‌ను పరామర్శించారు. అనంతరం అతడిని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు.

**శాంతిభద్రతలను కాపాడేందుకే లాఠీఛార్జి: డీసీపీ**

రెజిమెంటల్‌బజార్: సికింద్రాబాద్ కుమ్మరిగూడలో అదుపుతప్పిన ఆందోళనకారులను కట్టడి చేసేందుకే లాఠీఛార్జి చేయాల్సి వచ్చిందని డీసీపీ సాధన రష్మిపెరుమాళ్ తెలిపారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ..నిరసనకారులు ప్రదర్శనకు అనుమతి తీసుకోలేదన్నారు. స్థానిక ఓ మందిరం ధ్వంసం చేసేందుకు వెళ్తున్న గుంపును నిలువరించేందుకు యత్నించినా ఆగకపోవడంతో లాఠీఛార్జి తప్పలేదన్నారు.

# సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ఘట్ కేసర్ కన్వీనర్‌గా కంచు గంట మనోజ్



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ఘట్ కేసర్ కన్వీనర్ కంచు గంట మనోజ్‌ను నియమించడం జరిగింది. తెలంగాణ సనాతన హిందూ ధర్మ రాష్ట్ర కార్యదర్శి తిరుమల మనోహర్ ఆచార్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ మతాన్ని, ధర్మానికి, సనాతన ధర్మానికి, ఎంతవారు కానీ అన్యాయం చేయాలని చూసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సనాతన ధర్మానికి విరుద్ధంగా ఎవరు అడ్డొచ్చినా సరే వారి తాటతీస్తామని హెచ్చరించారు.

# కైసర్ నగర్‌లో మంచినీటి బోరు



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 19:(నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్లో ముస్లిం మైనారిటీలు గత నెల నీటి సమస్యని ఉందాని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే కమీషనర్‌తో మాట్లాడి మినిస్టర్ ఇంచార్జి కోట ప్రత్యేక నిధులతో బోరు వేయించినారు. అనంతరం మైనారిటీ సోదరులు నియోకవర్గ ఇంచార్జి హన్మంత్ రెడ్డికి. కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ .లాయక్ , మైనారిటీ నాయకులు గౌస్ పాషా, జలీల్ ఖాన్ , సయ్యద్ షఫీ , అజీమ్, సమీర్ ఖాన్, గఫ్ఫార్ , తౌఫిక్ ఖాద్రి , అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మూసి పునరుజ్జీవ ప్రక్రియలో భాగంగా నాగోల్ మురుగునీటి శుద్ధీకరణ ప్లాంటు పరిశీలన

## ముఖ్యఅతిథిగా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :** మూసీ పునరుజ్జీవ ప్రక్రియలో భాగంగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నాగోల్ మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ (ఎస్టీపి)ను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ మంత్రులు మహమూద్ ఆలీ సబితా ఇంద్రారెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్ ,ఎమ్మెల్యేలు బండారి లక్ష్మా రెడ్డి ,వివేకానంద్ గౌడ్ మాధవరం కృష్ణారావు ,ముఠా గోపాల్ ,కాలేరు వెంకటేష్ ,ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మరియు బీఆర్‌ఎస్ బృందం పరిశీలించింది. ఇట్టి కార్యక్రమంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, ఉద్యమకారులు,సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు,అధ్యక్షరాళ్లు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పలు విభాగాల మాజీ కమిటీ ధర్మకర్తలు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో హిందువుల సహనం నివురుగప్పిన నిప్పులాంటిది : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్‌కేసర్ మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారినా పాలనలో హిందువుల పట్ల వివక్షత నేటికీ కొనసాగుతుంది, పాలకులుగా గద్దెనెక్కే నేతలు పార్టీలు గుండు గుత్త గుంపు ఓట్ల కోసం దశాబ్దాలుగా ఒక మతస్థుల ఆగడాలను చూసి చూడనట్టు ఊరుకోని ఉన్న పర్యవసానంగా నేడు అదే గుంపుస్వామ్యం ఉన్మాదంగా మారి చారిత్రక నేపథ్యం విలువలు సంప్రదాయాలు కలిగిన హిందూ సమాజంపై విషపు నాగులా విషం చిమ్ముతున్నదని, ఆఖరికి ప్రజల మహిళల ధన ప్రాణ ఆస్తుల నుండి నేడు హిందూ సమాజం ఆరాధ్య దైవాలు అయినటువంటి దేవుళ్ళ పైన నీచాతి నీచంగా దాడులు జరుగుతున్నాయని, హిందూ సమాజం యొక్క సహనాన్ని పరీక్షిస్తే శనివారం న నివురుగప్పిన నిప్పులా ఉన్న హిందూ సమాజం రేపటి రోజున అగ్నిపర్వతం లావా బద్దలై ఊరడింపు రాజకీయాలు చేస్తున్న ఆయా పార్టీలను దహించి వేస్తుందని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్ కేసర్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయంలో జాకీర్ నాయక్ ఉన్మాద ప్రసంగాలకు అమ్మవారి విగ్రహాలను ధ్వంసం చేసిన నిందితులను ఇంకా వెనకేసుకొస్తున్న అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘట్ కేసర్ నారాపల్లి బిజెపి అధ్యక్షుడు జగదీష్ కోర్రెములలో నిర్వహించిన శాంతియుత ర్యాలీలో ఆయన పై విధంగా స్పందించారు.

# 4న మాదిగల అలయి బలాయి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం మహా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో 4వ మాదిగల అలయ్ -బలయ్ ఈ నెల విఐపి ఫంక్షన్ హాల్ , సూరారంలో జరగబోయే కార్యక్రమనికి ముఖ్యఅతిథులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొనాలని కోరిన మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావు మాదిగ. తదితరులు.

# అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 19(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నుంచి అజాద్ ఇంజనీరింగ్ కంపెనీలు మనుగిరి (36) భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గాజులు రామరం పరిధీలోని వివేకానందనగర్ ఉంటాడు. ఈ రోజు తెల్లవారుజామున డ్యూటిలో మృతి చెందాడు. కంపెనీ యాజమాన్యం ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును జీడిమెట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్-నవభూమి:** మంత్రి శ్రీధర్ బాబు ను శనివారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిస్సే జేమ్స్ తదితరులు కలిశారు.

# మూసీ పునరుజ్జీవ ప్రక్రియ

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**మూసీ పునరుజ్జీవ ప్రక్రియలో భాగంగా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన నాగోల్ మురుగు నీటి శుద్ధీకరణ ప్లాంట్ (ఎస్టీపి) ను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ మంత్రులు మహమూద్ ఆలీ,సబితా ఇంద్రారెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యేలు బండారి లక్ష్మా రెడ్డి,వివేకానంద్ గౌడ్,మాధవరం కృష్ణారావు,ముఠా గోపాల్,కాలేరు వెంకటేష్,ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మరియు బీఆర్‌ఎస్ బృందం పరిశీలించింది ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని మాజీకార్పొరేటర్లు,ఉద్యమకారులు,సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు,అధ్యక్షరాళ్లు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పలు విభాగాల మాజీ కమిటీ ధర్మకర్తలు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు







# మహా శాంతి హారతి కార్యక్రమంలో శ్రీరాములు అందెల

- రాజకీయాలు పక్కన పెట్టి హిందువుల పక్షాన పోరాడండి
- హిందువుల ఐక్యత చాటి చెప్పడానికే నియోజకవర్గ వ్యాప్తంగా మహా శాంతి హారతి చేపట్టాం - శ్రీరాములు అందెల











**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ కాలనీలోని పోచమ్మ తల్లి ఆలయంలో మహా శాంతి హారతి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అమ్మవారికి మహా శాంతి హారతి ని ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా హిందువుల అమ్మవారి ఆలయాల పై కక్షగట్టి మరి వరుసగా దాడులు చేస్తున్నారని మొదటగా రక్షాపురంలో, మైలార్‌దేవ్‌పల్లి లో,ఎగ్జిబిషన్ గ్రౌండ్లో, మొన్న సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలోకి చొరబడి విగ్రహాన్ని ధ్వంసం చేయడంతో యావత్ హిందూ సమాజాన్ని కల్చివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు హిందువుల ఐక్యత చాటి చెప్పడానికి మరియు అమ్మవారి శాంతి కొరకు మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా అమ్మవారి ఆలయాలలో మహా శాంతి హారతి నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు అందులో భాగంగానే శ్రీరామ్ కాలనీలో అమ్మవారికి మహా హారతిని ఇవ్వడం జరిగిందని అన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని అమ్మవారి ఆలయాలలో మహా శాంతి హారతి నిర్వహించినందుకు హిందువుల ఐక్యతను చాటి చెప్పినందుకు శ్రీరాములు హిందూ బంధువులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా హిందువులకు ఏమైనా జరిగినప్పుడు అన్ని రాజకీయాలు పక్కన పెట్టి హిందువుల పక్షాన నిలబడి పోరాడాలని అలా పోరాడిన వాడే నిజమైన హిందువు అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోజ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు మల్లేష్, బిజెపి ఉపాధ్యక్షులు సంతోష్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, సుమిత్, గణేష్, చించోలి, శ్రీనివాస్, నాగార్జున, ఆకాష్, మహేందర్, శివ, షేర్ సింగ్, మహిళామూర్తులు, హిందూ బంధువులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు లేని సమర్థవంతంగా పనిచేసే అధికారికే వీసీగా అవకాశం ఇవ్వాలి

## జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి



**కూకట్‌పల్లి, అక్టోబర్ 19, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అనుమానాలకు తావివ్వకుండా ఆరోపణలు లేని సమర్ధవంతంగా పనిచేసే అధికారికే జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ గా అవకాశం ఇవ్వాలని జేయన్టీయుహెచ్ జేఏసీ చైర్మన్ బొట్ల బిక్షపతి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది యూనివర్సిటీ అన్ని సామాజిక వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ అనుభవం సామార్థ్యాలను పరిగణనలోకి తీసుకొని అనుమానాలకు తావివ్వకుండా ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలోని తెలంగాణ ప్రొఫెసర్ లను గుర్తించి ఇద్దరి లో ఒకరికి వీసీగా మరొకరికి టీజీపియస్సీ బోర్డు మెంబరుగా సముచిత స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జేయన్టీయుహెచ్ జేఏసీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సమయంలో జేయన్టీయుహెచ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ని నిర్మించుకోవడం బాధాకరమన్నారు. ఇకనైనా సమర్థవంతమైన అధికారికి బీసీ పదవి కట్టబెట్టాలని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి, గవర్నర్ కు జేయన్టీయుహెచ్ జేఏసీ తరపున విజ్ఞప్తి చేశారు.

# పివిపి ఎలిమినేషన్ పాయింట్స్ తనిఖీ చేసిన జోనల్ కషనర్



**కుత్బుల్లాపూర్ ,అక్టోబర్ 19:(నవభూమి ప్రతినిధి)**సర్కిల్ పరిధి లోని జివిపి ఎలిమినేషన్ పాయింట్స్‌ను . అపూర్వ చౌహాన్ కూకట్ పల్లి జోనల్ కమీషనర్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ వి నర్సింహా, డిప్యూటీ కమీషనర్, కుత్బుల్లాపూర్ సర్కిల్, శ్రీ ఉదయ్ కుమార్, డిప్యూటీ కమీషనర్, స్వామి, కేపీజ్. కవిత ఎమ్మెస్, సర్కిల్ 25 శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# బీసీ మేధావుల సమావేశం



**హైదరాబాద్, అక్టోబర్ 19, నవభూమి ప్రతినిధి:**తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఖైరతాబాద్‌లోని తన కార్యాలయం లో బీసీ మేధావుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను నిర్ణయించడంపై అభిప్రాయాలు సలహాలను సేకరించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. రిజర్వేషన్ల నిర్ధారణకు కుల సర్వే డేటా ప్రాతిపదికగా ఉండాలని, వారి జనాభాకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను నిర్ధారించేందుకు, న్యాయ పరిశీలనను తట్టుకునేందుకు అధ్యయనంలో అడుగడుగునా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కుల సర్వే, సమాచార సేకరణ ప్రశ్నాపత్రం, ఎన్యూమరేటర్ల ఇంటి సందర్శన వివరాలు, సర్వే సమయంలో సరైన సమాచారం అందించాల్సిన ఆవశ్యకతపై విస్తృత ప్రచారం ద్వారా సామాన్య ప్రజలకు ప్రభుత్వం అవగాహన కల్పించాలని సూచించారు. మేధావుల సూచనలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్తామని కమిషన్ చైర్మన్ శ్రీ. జి. నిరంజన్ హామీ ఇచ్చారు. ప్రముఖులు ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, మాజీ ఎంపీ వి. హనుమంత రావు, జస్టిస్ చంద్ర కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, డాక్టర్ పి.వినయ్ కుమార్, ప్రొఫెసర్ కె. మురళీ మనోహర్, ప్రొఫెసర్ ఐ.తిరుమలి, ప్రొఫెసర్ సింహాద్రి, టిపిసిసి మేధావుల సెల్ అధ్యక్షులు ఎం. శ్యామ్ మోహన్, ప్రొఫెసర్ ఎం. బాగయ్య, డా. షేక్ అబ్దుల్ ఘని తదితర ప్రముఖ మేధావులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల తరఫున ఈఆర్టీడీసీ ఏర్పాటుపై చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వానికి ట్రస్మా వినతి

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలోని 10,500 గుర్తింపు పొందిన బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల తరఫున విద్య అందిస్తున్న తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం (TRSMA) ముఖ్యమంత్రి అ. రేవంత్ రెడ్డికి వారి సలహాదారు వేము నరేంద్ర రెడ్డి ద్వారా వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ పాఠశాలలు సుమారు 35 లక్షల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుండగా, సుమారు 3 లక్షల మంది ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఈ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. ఈ బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వానికి సుమారు 50% విద్యా బడ్జెట్‌ను ఆదా చేస్తున్నాయని TRSMA గుర్తుచేసింది. TRSMA ఈ సందర్భంలో ప్రభుత్వానికి ప్రధానంగా "ఎడ్యుకేషన్ రీసెర్చ్, ట్రైనింగ్ డెవలప్మెంట్ సెంటర్" (ERTDC) ఏర్పాటుకు ప్రతిపాదనను సమర్పించింది. ఈ కేంద్రం ద్వారా ఉపాధ్యాయులకు మరియు పాఠశాల నాయకులకు నిరంతర ప్రొఫెషనల్ అభివృద్ధి కార్యక్రమాలు, శిక్షణలు, వర్క్‌షాప్‌లు అందించబడ తాయి. ఈ కేంద్రం నూతన విద్యా ఆవిష్కరణలు, ధోరణులు, తాజా అప్‌డేట్లను నేర్పించడానికి ఉపయోగపడుతుంది. ఈ కేంద్రం కోసం 5 ఎకరాల భూమి TRSMAకి కేటాయించాల్సిందిగా ప్రభుత్వం నుద్దేశించి అభ్యర్థించారు.

ఇంకా, TRSMA కి అధికారిక గుర్తింపు ఇవ్వాలని కోరుతూ, ఈ సంఘం తమ అనుభవాలను మరియు నైపుణ్యాలను ఉపయోగించి విద్యా విధాన రూపకల్పనలో సంస్కరణల్లో సహకారం అందించ గలదని వారు వివరించారు. సమాజ ఆర్థిక పరిస్థితులు భవిష్యత్ విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని TRSMA తోడ్పాటును అందించగలదని వారు అభ్యర్థించారు.

బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు (BPS), సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తోన్నందున, ఈ పాఠశాలలను ఇతర విద్యా సంస్థల నుండి వేరుగా గుర్తించాలని TRSMA అభ్యర్థించింది. వీటి ద్వారా విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాభివృద్ధి జరుగుతోందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో TRSMA రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ రావు, రాష్ట్ర సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్, ఉపాధ్యక్షుడు రాధా కృష్ణ, ఇతర TRSMA నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఆవిర్భావంలో పోలీసుల పాత్ర కీలకం

- పోలీస్ డ్యూటీ మీట్-2024 ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- పోలీసుల సేవా భావం, త్యాగనిరతి వల్లే ప్రజలు నిర్భయంగా తిరుగుతున్నారు

**హైదరాబాద్, అక్టోబర్ 19, నవ భూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థకు స్ఫూర్తిని ఇచ్చేలా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం..

రాష్ట్ర ఏర్పాటులో పోలీసు సోదరులది కీలకపాత్రతెలంగాణ రాష్ట్ర సాధనలో పోలీస్ కిష్టయ్య త్యాగం ఎప్పటికీ మరిచిపోలేం.పోలీస్ ఉద్యోగం ఒక ఉద్యోగం మాత్రమే కాదు.. అది ఒక భావోద్వేగం.పోలీస్ శాఖ గౌరవం పెరిగితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ట పెరుగుతుంది.చిన్న పొరపాటు జరిగినా అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది.పోలీస్ సేవలు, త్యాగం వల్లే ప్రజలు నిర్భయంగా ఉండగలుగుతున్నారు.శాంతి భద్రతలు బాగుంటేనే ఆ రాష్ట్రంలో పెట్టుబడులు వస్తాయి.అంతర్జాతీయ నగరంగా హైదరాబాద్ అభివృద్ధికి పోలీస్ సేవలు అభినందనీయంపోలీసుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.50 ఎకరాల్లో పోలీస్ సిబ్బంది పిల్లలకోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నాం.వచ్చే అకడమిక్ ఇయర్ లో స్కూల్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం..భవిష్యత్ లో పోలీస్ స్కూల్ లో చదివామని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతాం.మొదటి విడతగా 5 నుంచి 8 వతరగతి వరకు మొదలు పెడతాం..ఆ తరువాత ఒక్కో తరగతిని పెంచుకుంటూ వెళతాం.తెలంగాణ పోలీస్ దేశంలోని మిగతా రాష్ట్రాల పోలీస్ కు ఆదర్శంగా నిలవాలి.రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సరఫరాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది.అలాంటి వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి.సైబర్ క్రైమ్ ను నియంత్రించి, ప్రజలకు అవగాహన కల్పించాలి.డ్రగ్స్, సైబర్ క్రైమ్ విషయంలో దోషులు ఎంతటి వారైనా విడిచిపెట్టొద్దు.తెలంగాణ నిరుద్యోగులకు మీ సోదరుడిగా నా సూచన ఒక్కటే..పదేళ్లుగా వాయిదా పడుతున్న అన్ని ఉద్యోగాలను మన ప్రభుత్వంలో భర్తీ చేసుకుంటున్నాం.గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చింది తప్ప నియామకాలు చేపట్టలేదు.కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం నియామకాల భర్తీ జరగకుండా ప్రయత్నించారు.అయినా అన్నింటినీ ఎదుర్కొని మేం ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసాం..గ్రూప్-1 విషయంలో నిరుద్యోగులు అపోహలు నమ్మొద్దు.

జీవో 29 ప్రకారమే ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ చేసింది..గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాల్లో 1:50 ప్రకారం మెరిట్ ఆధారంగా మెయిన్స్ కు సెలెక్ట్ చేసాం..గ్రూప్-1 విషయంలో కొన్ని రాజకీయపార్టీలు వితండవాదం చేస్తున్నాయి.మధ్యలో నిబంధనలు మారిస్తే కోర్టులు పరీక్షల్ని రద్దు చేసిన దాఖలాలు ఉన్నాయిజీవో 55 ప్రకారం భర్తీ చేస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు నష్టపోతారు.అందుకే అందరికీ న్యాయం జరగాలనే జీవో 29 ను ప్రభుత్వం తీసుకొచ్చింది.పదేళ్లు అధికారంలో ఉన్నపుడు కనీసం అపాయింట్మెంట్ ఇవ్వని వారు ఇవాళ మిమ్మల్ని దగ్గరికి పిలిస్తున్నారు..ఇది కొంగ జపం కాదా.. ఒక్కసారి ఆలోచించండి..గ్రూప్-1 అభ్యర్థులంతా మెయిన్స్ పరీక్షకు హాజరవండి.. లేకపోతే ఒక బంగారు అవకాశం కోల్పోతారు.న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్ష విధానాన్ని సమర్ధించాయి.ఆనాడు నిరుద్యోగులను రెచ్చగొట్టి.. వారి ప్రాణాలు బలిగొని రాజకీయాల్లో ఉన్నత పదవులు అనుభవించారు..పదేళ్లలో వాళ్లు నిరుద్యోగులను కనీసం పట్టించుకోలేదు.నిరుద్యోగులు వాళ్ల ఉచ్చులో పడొద్దు..దయచేసి ఆందోళన విరమించండి.. అపోహలు వీడండి.అపోహల సంఘం మీ జీవితాలతో చెలగాటమాడాలనుకుంటుంది.వీళ్లు ఎలాంటి దుర్మార్గులో ఒకసారి నెమరు వేసుకోండి.ఆందోళనలో పాల్గొంటున్న నిరుద్యోగులపై ఎలాంటి కేసులు పెట్టొద్దని పోలీసులను కోరుతున్నా.వాళ్లు గ్రూప్-1 అధికారులుగా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాబోతున్నారు.

# అందరికీ నాణ్యమైన వైద్యం అందించేందుకు రాందేవ్‌రావు హాస్పటల్ స్థాపన

- హానరరీ సెక్రటరీ జె మీరా రావు
- 80 మంది విద్యార్థినులకు ఉచిత హెచ్‌పివి వ్యాక్సిన్




**కూకట్ పల్లి, అక్టోబర్ 19, (నవభూమి ప్రతినిధి)** : అందరికి నాణ్యమైన వైద్యం అందించేందుకు రాందేవ్ రావు హాస్పటల్ ను స్థాపించామని హానరరీ సెక్రటరీ జె మీరా రావు అన్నారు. శనివారం కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ లో రిక్షా పుల్లర్స్ కాలనీ జెడ్పిహెచ్ఎస్ స్కూల్ జగద్గిరిగుట్ట విద్యార్థులకు నేషన్స్ బెనిఫిట్స్ సాఫ్ట్వేర్ కంపెనీ సి ఎస్ ఆర్ యాక్టివిటీ కింద 9 నుంచి 15 సంవత్సరముల లోపు 80 మంది విద్యార్థినులకు హెచ్. పి. వి. వ్యాక్సిన్ 2 డోసుల ను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమానికి హానరరీ సెక్రటరీ జె మీరా రావు, అపర్ణ రావు, నేషన్స్ బెనిఫిట్స్ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ వైస్ ప్రెసిడెంట్ జె విజయశ్రీ ఎస్ పత్తికొండ, ఆబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ హెచ్. ఓ. డి డాక్టర్ కె ఛాయాదేవి, పీడియాట్రిక్స్ హెచ్. ఓ. డి డాక్టర్. భవానీ దివ్య, లక్ష్మి కమలాకర్, ఆర్పీ స్కూల్ హెడ్మాస్టర్ కిషన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరా రావు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల వారికి సేవలను అందించడంలో రాందేవ్ రావు హాస్పిటల్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. నాణ్యమైన వైద్యం అనేది అందరికీ అందుబాటు ధరలలో లభించాలనే ఉద్దేశంతోనే మా అత్తగారైన రాణి కుముదిని దేవి రాందేవ్ రావు హాస్పటల్ ను స్థాపించారన్నారు. ఈ కార్యక్రమానికి ఫైనాన్షియల్ గా సహకరించినటువంటి నేషన్స్ బెనిఫిట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ పత్తికొండ కి, టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ ఛాయాదేవి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సమాజంలోకి మరింత విస్తృతంగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీస్ లో సి. ఎస్. ఆర్.యాక్టివిటీ కింద ఈ కార్యక్రమానికి మరింతమంది సహాయ సహకారాలు అందించాలని కోరారు. డాక్టర్ భవానీ దివ్య మాట్లాడుతూ వ్యాధి వచ్చిన తర్వాత కంటే ముందుగానే ట్రీట్మెంట్ తీసుకోవడం మంచిదని తెలిపారు. ఈ సర్వైకల్ క్యాన్సర్ నీ వాక్సినేషన్ ద్వారా ముందుగానే నివారించవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమానికి స్పాన్సర్ చేసిన నేషన్స్ బెనిఫిట్స్ సంస్థకి అభినందనలు తెలియజేశారు. జె విజయశ్రీ ఎస్ పత్తికొండ మాట్లాడుతూ సమాజం మనకి ఏమిచ్చింది అనే దానికంటే, సమాజానికి మనం ఏమి ఇచ్చాం అని ఆలోచించి అనేక అణగారిన అట్టడుగు వర్గాల వారికి నాణ్యమైన విద్యా, వైద్యం అందించడానికి నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. రాందేవ్ రావ్ హాస్పిటల్లో నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ద్వారా వాక్సినేషన్ అందించడం చాలా ఆనందంగా ఉందని దీనికి మా సంస్థకు సహకరించినటువంటి రాందేవ్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్క విద్యార్థినికి వాక్సినేషన్ అందించాలని దానికి మరింత మంది ముందుకు రావాలని కోరారు. నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని నేషన్స్ బెనిఫిట్స్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కోసం మా స్కూల్ ని ఎంచుకున్నందుకు రామ్ దేవ్ రావు హాస్పిటల్ యాజమాన్యానికి, నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాందేవరావ్ హాస్పటల్ ఎక్స్ట్రా మ్యూరల్ సర్వీసెస్ కింద రాందేవ్ రావ్ హాస్పటల్ దత్తత



స్కూల్ లో ఎలిజిబిలిటీ కలిగిన విద్యార్థినిలు అందరికీ కూడా ఫ్రీ వాక్సినేషన్ ఇవ్వాలని అపర్ణ రావు తెలిపారు. ఈ కార్యక్రమం హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈవో డాక్టర్ యోబు ల పర్యవేక్షణలో జరిగింది. యోబు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటానికి నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందించ వలసిన విషయం అని తమ హర్షన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నేషన్స్ బెనిఫిట్స్ సంస్థ నుంచి రామకృష్ణ, అభినయ రెడ్డి, హరీష్, జగదీష్, శివకుమార్, మధు, మేరీ మార్గరిట్, శ్రావణి, శ్రావణి రెడ్డి, సయ్యద్ రఫీ, రాందేవ్ రావు హాస్పిటల్ నుంచి నర్సింగ్ సూపరిండెంట్ మేరి డేవిడ్, అడ్మిన్ మేనేజర్లు, కల్పనా, రమాదేవి, లలిత, శ్రావణ్ రెడ్డి, రవీందర్, రామ్ కళ్యాణ్, వసంత, శరత్, రణదీప్, సాయి, యాస్మిన్, సురేష్ రాజు, వైద్యులు డాక్టర్. లక్ష్మి శ్రావణి, డాక్టర్. శ్రీవిద్య, డాక్టర్. ప్రవీణ, డాక్టర్. శృతి, నర్సస్ జ్యోతి, సావిత్రి, హెప్సిబా, అమూల్య పాల్గొన్నారు.

## నూతన ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘన సన్మానం

**కార్యక్రమంలో పాల్గొన్న మేడి పాపయ్య, మంద రంజిత్ కుమార్‌లు**



**కూకట్‌పల్లి, అక్టోబర్ 19, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా ప్రొఫెసర్. వి. బాలకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ గా ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంనీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, జేఎన్టీయూ హెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రంజిత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంతో పోటీ పడాలంటే రాష్ట్రంలో జాతీయ విద్యా విదానాన్ని అమలు చేయాలన్నారు. ఉన్నత విద్యాభివృద్ధిలో కాలానుగుణంగా మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, జేఎన్టీయుహెచ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రంజిత్ కుమార్, రాష్ట్ర జాక్ కమిటీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర

**యాత్రలో పాల్గొన్న షేరి సతీష్ రెడ్డి స్థానిక నాయకులు**





**కూకట్‌పల్లి, అక్టోబర్ 19, (నవభూమి ప్రతినిధి) :** నగరంలోని చార్మినార్ నందు రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర 34 వ సంవత్సరం కొప్పిశెట్టి నిరంజన్ వారి కుమారుడు కొప్పిశెట్టి రాఘవేందర్, రాజీవ్ సద్భవన్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గీతారెడ్డి దంపతులకు రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు, సునీల్ యాదవ్, ప్రవీణ్ కుమార్, ఫణింద్ర కుమార్, లక్ష్మీనారాయణ, మొయిజ్, నితీష్ గౌడ్, రామకృష్ణారెడ్డి, బాబురావు, శేషగిరి నాయుడు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.